16.21-02-2016 :-మా.వి.వే. మిత్రులు వహీద్, జ్యోతి దంపతుల ఆతిథ్యంలో 'కలుసుకుందాం-తెలుసుకుందాం' కార్యక్రమం జరిగింది. కె.వి.ఆర్., సాంబశివ రావు, విక్రం కుటుంబాలతో పాటు పలువురు పాల్గొన్నారు.

17. 27-02-2016:- నల్గొండ జిల్లా నేలమర్రిలో హ్యూమనిస్ట్ యూత్ నేత బి.బి.షా నిర్వహణలో 'జాతీయ సైన్సు దినోత్సవం' జరిగింది.స్థానిక పెద్దలతో పాటు బొర్రా గోవర్ధన్ , సాంబశివ రావు, హనుమంత రావు మొదలగు మా.వి.వే. నేతలు పాల్గొన్నారు.

18. 28-02-2016:- కరీంనగర్ జిల్లా హుజురాబాద్ లో 'జాతీయ సైన్సు దినోత్సవం' జరిగింది.బుచ్చయ్య ,వెంకట స్వామి, చంద్రయ్య,కె.వి.ఆర్.,సాంబశివ రావు మొదలగు వారు పాల్గొన్నారు.

19. 04-03-2016:-మహిళాదినోత్సవం సందర్భం గా హైదరాబాద్, కొత్తపేట లో మహిళల ఆరోగ్యంపై సదస్సు. స్వరాజ్యలక్ష్మి, ఎన్ విక్రం నిర్వహణ. ముఖ్య వక్త డాక్టర్ వి. బ్రహ్మారెడ్డి .

20. 09-03-2016 :-సంపూర్ణ సూర్య గ్రహణ సందర్భంగా హైదరాబాద్ ,సరూర్నగర్ చెరువుకట్ట పైన అల్పాహారం ఏర్పాటు.కె.వి.ఆర్,,విక్రం, స్వరాజ్యలక్ష్మి, తుమ్మా భాస్కర్ మొదలైన వారు పాల్గొన్నారు.

21. 13-03-2016 :-హైదరాబాద్ తెలుగు విశ్వవిద్యాలయంలో హ్యూమనిస్ట్ యూత్ ఆధ్వర్యంలో యువజన సమావేశం . 'మూఢ నమ్మకాలు- మానవ వాదం ''పై హనుమంతరావు, బి.బి.షా ప్రసంగాలు.

22. 20-03-2016 :-హైదరాబాద్ , నాదర్గుల్ లోని సత్య హరిశ్చంద్ర ఫౌండేషన్ , జి.ఈశ్వర లింగం గారల సంయుక్త ఆధ్వర్యంలో కుటుంబాల సమ్మేళనం.కె.వి.ఆర్., బి.బి.షా,తుమ్మా భాస్కర్, సాంబశివ రావు మొదలైన పలువురి హాజరు.

23. 22-03-2016 :- కుల నిర్మూలన సంఘం , మా.వి.వే.ల సంయుక్త ఆధ్వర్యంలో హోలీ సందర్భంగా 'కులం దిష్టి బొమ్మ దహనం' .

24. 04-04-2016 :- మార్చ్ 20 న మరణించిన గురుబాబు( హేతువాది బాబు గోగినేని తండ్రి)సంస్మరణ సభ . సాంబశివ రావు తో సహా పలువురి హాజరు.

25. 04-04-2016 :- ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి కె.ఇ.కృష్ణ మూర్తి కి మూఢ నమ్మకాలనిర్మూలన చట్టం కోసం ఆం. ప్ర.హే.సం., మా.వి.వే.ల తరఫున వినతి పత్రం సమర్పణ.

26. 21-04-2016 :- కరీంనగర్ జిల్లా హుజురాబాద్ లో అంబేద్కర్ 125వ , ఫూలే 189వ జయంతి సభ. రొంటాల బుచ్చయ్య అధ్యక్షత .

27. 23-04-2016 :- నెల్లూరు ప్రగతి శీల ప్రజా వేదిక నిర్వహణలో డాక్టర్ ఏ.టి.కోవూర్ 118 వ జయంతి సభ.వి.వి.ఎస్.మూర్తి అధ్యక్షత . సాంబశివ రావు, నాస్తిక వెంకన్న తో పాటు కళామండలి సభ్యుల హాజరు.

28.14,15-05-2016:- హ్యూమనిస్ట్ సెంటర్ లో మానవ వాద అధ్యయన తరగతులు, మల్లాది సుబ్బమ్మ రెండో వర్ధంతి సభ. డాక్టర్ గురజాల రాధారాణి, వి.వి.ఎస్.మూర్తి,మోషే,తుమ్మా భాస్కర్,సి.ఎల్.ఎన్.గాంధి , హనుమంత రావు,విక్రం , మొదలగు పలువురి హాజరు.